
ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.



96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

## పురపాలక సంఘాలలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 05. (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6, 2026 నుండి మార్చి 15, 2026 వరకు పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి మునిసిపాలిటీ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని మరియు మనసా, వాచా, కర్మణా నా వంతుగా మునిసిపాలిటీ యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మున్సిపల్ కమిషనర్

# వేధింపులు

- 500 అవుట్ సోర్సింగ్ సిబ్బందిపై
- కమిషనర్ కక్ష సాధింపు చర్య
- తోటి ఉద్యోగి అంత్యక్రియలకు వెళ్లిన ఆప్సెంట్ వేశారు
- సమ్మె సమయంలోను మూడు రోజుల ఆబ్సెంట్
- ఏంటి సార్ అని ప్రశ్నిస్తే ఏఈ, డిఈ,లను అడగండి అని నిర్లక్ష్యపు సమాధానం



# అతివేగంతో కారు ప్రమాదం.. ఇద్దరు మృతి

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిపి పి. సాయి చైతన్య





## యూరియా బుకింగ్

# ఆషామాషీ కాదు..?

- ఆదమరిస్తే అంతే
- స్మార్ట్ ఫోన్ విధానం
- ఈ పంటకు రావాల్సిన యూరియా కట్ అవుట్ ?
- యూరియా గత వారం రోజులుగా నో స్టాక్
- ఆందోళన చెందుతున్న రైతులు



**రామారెడ్డి మార్చ్ 05 (ప్రజా జ్యోతి)** యూరియా కొరకు రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం లాంఛనంగా ప్రవేశపెట్టిన ఆన్లైన్ విధాన పథకం రైతులకు శాపంగా మారుతున్న వైనం. తెలిసినవారికి సైతం సమయానికి యూరియా దొరకకపోవడం. అదేవిధంగా ఆదమరిస్తే ఆన్లైన్లో అప్లోడ్ అయిన భూమి కి సమానంగా యూరియా పంపిణీ రైతులు మామూలుగా యూరియా పై ప్రతి పంటకు సహజ ఎరువులు దొరకక కృత్రిమ ఎరువుల వైపు ముగ్గు చూపుతున్న వైనం ఇదే తరుణంలో



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

ఈ సమావేశంలో ఏసీఎల్ బి మధుమోహన్, ఆర్డీఓ వీణ, సబ్ కలెక్టర్లు,ఆర్డీవోలు, జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ), జడ్పీ సీఈఓ, బి డబ్ల్యు ఓ, ఐడీఓసీ నుండి అన్ని ఎంఎస్వోలు, డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు ఎంపీలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ, సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గుర్తించిన పది ప్రధాన అంశాలలో “అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పర్యావరణ పరిశుభ్రత , ఫైల్ క్లియరెన్స్” కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ ద్వారా ప్రత్యేకంగా చేపట్టాలని పేర్కొన్నారు.
మార్చి 6 నుండి మార్చి 15 వరకు ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేకంగా నిర్వహించనున్న నేపథ్యం లో మొదటి రోజు మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, లాంఛనంగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. అలాగే మున్సిపల్ స్థాయిలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రముఖులు , ప్రజల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడం, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలు , రోజువారీ కార్యక్రమాలను వివరించడం, ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులు , ప్రజలందరూ ఈ కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు.
మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.
జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మార్చి 6 నుండి మార్చి 15, 2026 వరకు ఏకకాలంలో
పరిశుభ్రత డ్రైవ్
పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని
ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం,
మున్సిపల్ కమిషనర్లు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.
శిక్షణా కార్యక్రమం
99 రోజుల కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానంపై అవగాహన కల్పించేందుకు:మార్చి 12, 2026న జిల్లాలో శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని, ఇందులో ముఖ్యంగాకొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులుసర్పంచ్లు,చైర్పర్సన్లు, వార్డు మెంబర్లు పాల్గొనాలని,
ఈ శిక్షణలో ప్రభుత్వ పథకాలు , ప్రజా పాలన -- ప్రగతి ప్రాణిక కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్ పల్లి మండలస్థాయి సమావేశం

## - సెల్ ఫోన్ చూస్తున్నా వైద్య అధికారి



కమ్మర్ పల్లి మార్చ్ 5,ప్రజా జ్యోతి
కమ్మర్ పల్లి మండలంలో సమావేశం జరుగుతున్న సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారి నిర్లక్ష్యంగా సెల్ఫోన్ చూస్తున్న ఘటన కమ్మర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో చోటుచేసుకుంది.మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.అయితే వైద్య ఆరోగ్యశాఖకు చెందిన అధికారి సమావేశం జరుగుతుండగానే సెల్ఫోన్ పట్టుకుని సమావేశం తమ కేమి పట్టనట్లు మునిగిపోయిరు సెల్ఫోన్తో ఆటలు ఆడటం తగదని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇలాంటి ఘటనలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మున్సిపల్ కమిషనర్ వేధింపులు

కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 5 (ప్రజా జ్యోతి)
దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంటే ఇంకా కొన్ని చోట్ల బానిస సంకెళ్ల మధ్య నలుగుతున్న కార్మికులు ఉన్నారు అంటే అతిశయోక్తి లేదు. కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ కమిషనర్ వేధింపులకు గురి చేస్తున్నారు అని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పథకాలలో మాకు ఏ ఒక్క పని అప్ప చెప్పినా కచ్చితంగా చేస్తూ తప్పకుండా చేస్తున్నామని, అయినా గాని కమిషనర్ రాజేందర్ రెడ్డి కార్మికులపై వ్యవహరిస్తున్న తీరు భిన్నంగా ఉందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో తోటి కార్మికుడు చనిపోతే అంత్యక్రియలకు వెళ్లినందుకు ఆబ్సెంట్ వేసారని, అంతేకాకుండా ఫిబ్రవరి నెలలో మూడు రోజులు సమ్మె చేస్తే కక్ష కట్టి ఉద్దేశపూర్వకంగా ఆప్సెంట్ వేయడం జరిగింది అని, ఇదేంటి సార్ అని ప్రశ్నిస్తే, అసిస్టెంట్ ఇంజనీర్ డిప్యూటీ ఇంజనీర్లను అడగండి అన్నాడు. కార్మికులుగా మా హక్కుల కోసం మేము పోరాడుతుంటే మీరు ఎలా ఆక్సిడెంట్ వేస్తారు అని కమిషనర్ చాంబర్కి ఏ డి లను పిలిపించి ఆయన ముందే వాళ్లను కూర్చోబెట్టి ఆబ్సెంట్ ఎందుకు వేశారు అని అడిగితే కమీషనర్ వేయమంటేనే వేసాము అని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు ఆవేదనతో మొన్నటి వరకు మున్సిపల్ ఎలక్షన్లో సమయంలో రేయింబవళ్లు పనిచేసిన ఎలక్షన్ సంబంధించిన డ్యూటీ ఖర్చులు ఇప్పటికీ ఇవ్వలేదు అని, మున్సిపల్ సిబ్బంది అంటేనే ఆయనకు చిన్న చూపని, గత 30 సంవత్సరాలలో ఇలాంటి కమిషనర్లను చూడలేదని వారు అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కి కార్మికులు వార్నింగ్ ఇచ్చారు. ఇన్ని సంవత్సరాలుగా కామారెడ్డి లో పనిచేసిన కమిషనర్లను అడిగి తెలుసుకో, మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే కార్మికులు ఏ విధంగా ఉంటారో వారి హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా వెనుకాడరని గుర్తుంచుకో అన్నారు. పొద్దు పొడిచిన నుండి నీటి సరఫరా నుండి మొదలు పెడితే డ్రైనేజీ వ్యవస్థ రోడ్ల శుభ్రత తో నగరాన్ని దగదగా మెరిసేలా చేసే మేము,చాలీచాలని జీతాలతో పబ్బం గడుపుకుంటాం కానీ, కార్మికుల హక్కులను కాల రాయాలని చూస్తే, వారి స్వాభిమానాన్ని దెబ్బతీయాలని చూస్తే ఊరుకోము అని హెచ్చరించారు. కార్మికులను వేధింపులకు గురి చేసే ఆఫీసర్లను వదిలిపెట్టమని ధర్నాలు చేసి మా హక్కుల కోసం పోరాడి సాధించుకుంటామని, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నీ చేసే ఇక్కడి వరకు వచ్చామని కమిషనర్ నీ హెచ్చరించారు.

# అతివేగంతో కారు ప్రమాదం.. ఇద్దరు మృతి

నిజామాబాద్ రూరల్: మార్చి 5 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డుపై గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రాంతానికి చెందిన చింతల శ్రీనివాస్ ఇటుకల బట్టి వ్యాపారస్తుల వద్ద పని చేస్తున్న కార్మికులతో కలిసి నాందేడ్కు కుటుంబ విషయమై వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో మారుతి ఈకో ( టిఎస్ 17 కె 0762) వాహనాన్ని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో వాహనం కెనాల్పై నుంచి క్రిందపడిపోయి మూడు పల్టీలు కొట్టింది.
ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.
సంఘటన స్థలాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైవర్ అతివేగం, అజాగ్రత్త కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా బైపాస్ రోడ్లపై అతివేగంగా వాహనాలు నడపకూడదని ప్రజలకు సూచించారు.
ఈ సందర్భంగా డిచ్పల్లి ఎస్సై ఎండి ఆరిఫ్, నిజామాబాద్ రూరల్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో “కనెక్ట్ విత్ వర్క్” శిక్షణ కార్యక్రమం ప్రారంభం

నిజామాబాద్ రూరల్: మార్చి 5 (ప్రజాజ్యోతి) తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థుల ఉద్యోగ నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో “కనెక్ట్ విత్ వర్క్ సిడబ్ల్యూడబ్ల్యూ ఎంప్లాయబిలిటీ అండ్ లైఫ్ స్కిల్స్” శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. యూనివర్సిటీ ప్లేస్మెంట్ అండ్ ట్రైనింగ్ సెల్ ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు మార్గదర్శకత్వంలో ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమం మార్చి 5 నుండి 12 వరకు కొనసాగనుంది. కార్యక్రమానికి ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా. పాత నాగరాజు అధ్యక్షత వహించగా, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు గౌరవ అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. పాత నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను పొందేందుకు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఎంప్లాయబిలిటీ స్కిల్స్ను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. ఈ శిక్షణ ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.ప్రొఫెసర్ ఎం. యాదగిరి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ నైపుణ్యాలను పెంపొందించుకుంటే విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు సులభంగా లభిస్తాయని సూచించారు.ప్రొఫెసర్ జి. రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో సాఫ్ట్ స్కిల్స్ కీలక పాత్ర పోషిస్తాయని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ ట్రైనింగ్ ఆఫీసర్ పవన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జీవన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కారం, సమయ నిర్వహణ, పరిశ్రమల అవగాహన, రిజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ సిద్ధత వంటి అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందిస్తామని తెలిపారు.ఏడు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణలో గ్రోత్ మైండ్సెట్, టీమ్ వర్క్, టైమ్ మేనేజ్మెంట్, స్ట్రెస్ మేనేజ్మెంట్, వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, మాక్ ఇంటర్వ్యూలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో తెలంగాణ యూనివర్సిటీలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సీహెచ్. అంజనేయులు, డా. వాసం చంద్రశేఖర్, డా. జి. శ్రీనివాస్, డా. కిరణ్ రాథోడ్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలలకు చెందిన అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# యూరియా బుకింగ్ ఆషామాషీ కాదు..?

ప్రభుత్వం ఫెర్టిలైజర్ ఆప్ ద్వారా రైతు పట్టా పాసుబుక్ పై ఉన్న భూమికి ప్రభుత్వ నిబంధనల మేరకు యూరియాను కేటాయించడం ప్రభుత్వ ఉద్దేశం. అయితే రైతులు అలవాటు పడిన సందర్భంగా విచ్చలవిడిగా యూరియాను చల్లిన అలవాటు ప్రకారం యూరియా సరిపోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇదే క్రమంలో వరి చిరు పొట్ట పొట్ట దశ కు చేరుకోవడం వలన యూరియా కచ్చితంగా చల్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంపై రైతులు ఆందోళన చెందుతున్నారు యూరియా కోసం ఆన్లైన్లో బుకింగ్ చేద్దామంటే సరిపోయే యూరియా రాక కొందరు అవస్థ. అదేవిధంగా కొందరికి అవగాహన లేక యూరియాను సద్వినియోగం చేసుకోకపోవడం మరొక విషయం. అయితే ఏది ఏమైనా అప్పటికి జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం సుమారు 2000 బస్తాలు కూడా జిల్లావ్యాప్తంగా అందుబాటులో లేవు.? గత నాలుగు రోజుల నుండి స్టాక్ నిల్వలు లేకపోవడం రైతులను భయాందోళనకు గురి చేస్తున్న వైనం. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే యూరియాను జిల్లా కేంద్రంలో నిల్వ ఉంచాలని అదేవిధంగా రైతులకు సరిపోయే యూరియాను రైతులకు అందుబాటులో ఉండే విధంగా సప్లై చేసి అన్నదాతను ఆదుకోవాలని ఆవేదన చెందుతున్న రైతాంగం.

# మండలంలో రూ.2లక్షల 18వేల స్త్రీ నిధి రుణాల రికవరీ.

### -ఇంచార్జి ఏపీఎం రాంనారాయణ గౌడ్...

నాగిరెడ్డి పేట్,మార్చి5(ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం స్త్రీ నిధి రుణాల రికవరీ కోసం స్పెషల్ డ్రైవ్ లో నిర్వహించినట్లు ఇంచార్జి ఏపీఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో వివిధ గ్రామాల మహిళా సంఘాలకు నుంచి రూ.2లక్షల 18వేల రుణాల రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందిస్తుందని,ఆ రుణాలను మహిళా సంఘాల సభ్యులు రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణ సదుపాయం పొందాలని,తక్కువగా బకాయిలు ఉన్న మహిళా సంఘ సభ్యులు అందరూ రుణాలు త్వరగా చెల్లించుకోని, వెంటనే మీకు రుణం మంజూరు అవుతుందని ఇట్టి అవకాశం మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గురువారం స్పెషల్ డ్రైవ్ లో మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో రూ .23వేల ఒక్క వంద ,తాండూర్ లో రూ.21,300,ధర్మారెడ్డి లో రూ. 8వేలు,నాగిరెడ్డి పేట్ లో రూ.10వేలు,పోచారం లో రూ.22 వేలు,జలాల్ పూర్ రూ.1లక్ష 33 వేల



7వందల రూపాయలు రికవరీ చేసినట్లు ఇంచార్జి ఏపీఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,సీసీలు ఎండిసీసీ బ్యాంకు మేనేజర్,తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి లాక్కోవాలని మాపై దౌర్జన్యానికి వస్తున్నారు

### - మా వద్ద భూమి పత్రాలు ఉన్నాయి
### - అధికారులు మాకు న్యాయం చేయాలి

కామారెడ్డి ప్రతినిధి మార్చి 05. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం అబ్దుల్ నగర్ శివారులో సర్వే నెంబర్లు 89, 95, 106,122, గత 70 సంవత్సరాలుగా సాగులో ఉంటూ 2026 లో కూడా సాగులో ఉంటూ పంటలు పండించుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటున్నామని గ్రామానికి చెందిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 1982లో మాకు సబ్ రిజిస్టర్ కామారెడ్డి ఆధ్వర్యంలో పట్టాలు పొందుకోవడం జరిగిందని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన కొత్త పాసుబుక్కులు మరియు రైతుబంధు కూడా తీసుకోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో ఉన్నప్పుడు తోక పాసుబుక్కులు కూడా మా వద్ద ఉన్నాయని అన్ని ఆధారాలు ఉన్నాయి. అయినా మమ్మల్ని కొంతమంది వ్యక్తులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మా భూమిపై స్థానిక ఎమ్మార్వో ఆర్డీఓ మాకు నోటీసులు ఇచ్చినప్పటికీ మా వద్ద ఉన్న



పత్రాలను మేము సమర్పించడం జరిగిందని స్థానిక ఎమ్మార్వో ఆర్డీవో మా భూములపై విచారణ చేసి మాకు న్యాయం చేయాలని కోరారు.

# ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత

### - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి ప్రతినిధి మార్చి 05. (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఇంతియాజ్ (43) కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని రక్తదాత నర్సయ్య సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నామని,రక్తదాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.రక్తదాత నర్సయ్య, సేవాదళ్ అధ్యక్షులు సాయి కృష్ణ కు అభినందనలు తెలియజేశారు.



# 3.95 లక్షల టన్నుల చెరుకు క్రషింగ్‌తో సీజన్ ముగిసింది

నిజాంసాగర్ ప్రజా జ్యోతి మార్చ్ 5

నిజాంసాగర్ మండలంలోని మాగి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో 2025--26 సీజన్‌కు సంబంధించిన చెరుకు క్రషింగ్ గురువారంతో విజయవంతంగా ముగిసినట్లు ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు. ఈ సీజన్‌లో ఫ్యాక్టరీ పరిధిలోని 19 మండలాల రైతులు పండించిన చెరుకును స్వీకరించి మొత్తం సుమారు 3.95 లక్షల టన్నుల చెరుకును క్రషింగ్ చేసినట్లు వెల్లడించారు. క్రషింగ్ ప్రక్రియలో ఫ్యాక్టరీ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసి లక్ష్యాలను చేరుకున్నారని అధికారులు పేర్కొన్నారు. రైతులు సమయానికి చెరుకును సరఫరా చేయడంతో పాటు ఫ్యాక్టరీ యాజమాన్యం కూడా సాంకేతిక సదుపాయాలతో క్రషింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు, సీనియర్ జీఎం (కేన్) వెంగళ్ రెడ్డి, సీనియర్ జీఎం (ప్రాసెస్) సుబ్బారెడ్డి, ఇంజినీర్లు, అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వారు ఫ్యాక్టరీ సిబ్బంది కృషిని అభినందిస్తూ, రైతుల సహకారంతో ఈ సీజన్ విజయవంతంగా పూర్తయ్యిందని పేర్కొన్నారు.అలాగే వచ్చే సీజన్‌లో మరింత ఎక్కువ మొత్తంలో చెరుకు క్రషింగ్ లక్ష్యంగా ముందుకు సాగేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. రైతులు కూడా అధికంగా చెరుకు సాగు చేసి ఫ్యాక్టరీతో అనుబంధాన్ని కొనసాగించాలని కోరారు.



# ఆశ్రమ పాఠశాల హాస్టల్‌ను తనిఖీ చేసిన తహసీల్దార్ రేణుక చౌహాన్





గాంధారి, మార్చి 5 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలోని ఎస్టీ మార్చబడిన ఆశ్రమ పాఠశాల (బాలుర) హాస్టల్‌ను గురువారం తహసీల్దార్ రేణుక చౌహాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా, ఆహారం నాణ్యత ఎలా ఉందనే అంశాలను పరిశీలించారు. హాస్టల్ ఆవరణను పరిశుభ్రంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అనంతరం తరగతి గదులను సందర్శించిన ఆమె విద్యార్థులతో మాట్లాడి చదువు పరిస్థితులు, అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## రోషిణి చికిత్సకు ఎమ్మెల్యే మదన్మోహన్ అండ..

### సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.50 లక్షల మంజూరు



గాంధారి, మార్చి 5 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన యువతి రావుల రోషిణికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.రోషిణి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సాధారణ కుటుంబానికి చెందిన ఆమె కుటుంబం ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను ఆశ్రయించారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. దీంతో రోషిణి చికిత్సకు మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా రోషిణి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో వెంటనే స్పందిస్తూ అవసరమైన సమయంలో సహాయం అందించడం ఎమ్మెల్యే సేవాభావానికి నిదర్శనమని గ్రామస్తులు పేర్కొన్నారు.

## ఎల్లారెడ్డి ఆర్డీఓకు శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్



గాంధారి, మార్చి 5 (ప్రజాజ్యోతి)

ఎల్లారెడ్డి డివిజన్‌కు నూతనంగా ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్‌ను గాంధారి మండల తహసీల్దార్ రేణుక చౌహాన్ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం పరిపాలన సంబంధిత అంశాలపై స్వల్పంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

# క్యాసంపల్లి గ్రామంలో అభివృద్ధి పనులపై ఎంపీఓ ఆకస్మిక తనిఖీ






**కామారెడ్డి రూరల్ మార్చి 5 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ఎంపీఓ త్రివేద్ ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించి వాటి నిర్మాణం, వినియోగం, నిర్వహణ విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో భూగర్భ జలాలను పెంపొందించడానికి, వర్షపు నీటిని నిల్వ చేయడానికి ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎంపీఓ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ గుంతలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో పారిశుధ్యం, నీటి సంరక్షణ అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అధికారులు అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాలని సూచించారు.

తదుపరి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీఓ త్రివేద్ సందర్శించి తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, హాజరు వివరాలు, కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ కేంద్రాన్ని పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, గ్రామపంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎంపీఓ త్రివేద్ తెలిపారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

# హాట్ స్ట్రోక్ తో హెడ్ కానిస్టేబుల్ మృతి



**రామారెడ్డి మార్చ్ 05 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పి. కృష్ణమూర్తి సొంత నివాసం హైదరాబాద్ పట్టణంలో ఉదయం గురువారం హార్ట్ స్ట్రోక్ వలన మరణం సంభవించింది. విధి నిర్వహణలో కట్టుదిట్టంగా వ్యవహరిస్తూ నీతి నిజాయితీకి నాలుగో సింహం అని చెప్పుకొని పోలీస్ గా వ్యవహరించిన పి. కృష్ణమూర్తి అకాల మరణం సందర్భంగా ఆశ్రునివాళి ఘటిస్తూ ఈ యొక్క ఘటన తెలిసిన మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది అదేవిధంగా మండల ప్రజలు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరడం జరిగింది.

# జ్ఞాపకాల మధ్య పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు



**మహమ్మద్ నగర్ ప్రజా జ్యోతి మార్చి5**

మహమ్మద్ నగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ రాజు, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులకు గ్రామ సర్పంచ్ దపేదర్ బాలమణి జ్యామెట్రీ బాక్సులను అందజేయగా, కరుణాకర్ పరీక్షలకు ఉపయోగపడే ఎగ్జామ్ ప్యాడ్లు మరియు పెన్లు బహుకరించారు. విద్యార్థులు రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ పాలనలో మాదిగ జాతికి అన్యాయం

- మాదిగలకు పార్లమెంటులో సీటు కేటాయించలేదు
- రాజ్యసభలో అయినా సీటు కేటాయించాలి
- రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాసిన మందకృష్ణ మాదిగ



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 5 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో మాదిగలకు తీరని అన్యాయం జరిగిందని, ఉన్నత విద్యలను అభ్యసించిన ఎంతోమంది విద్యావేత్తలు మాదిగ జాతిలో ఉన్నారని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్న, రాజకీయపరంగా మాదిగలకు సరైన అవకాశాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వట్లేదని ఆమె అన్నారు. మాదిగలకు పార్లమెంటు స్థానాలో సీటు కేటాయించకపోవడం శోచనీయమని ఆమె అన్నారు. కనీసం రాజ్యసభ స్థానంలో అయినా మాదిగలకు సీటు కేటాయించాలని ఇటీవల మందకృష్ణ మాదిగ రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాసిన పార్టీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ ఉన్న మాదిగ బిడ్డలకు రాజ్యసభ సీటు కేటాయించకపోవడం కదు శోచనీయమని, దళిత జాతిని కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తుందని. ఫలితంగా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదు అని ఈ సందర్భంగా ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్ట వెంకట్ రాములు, కొత్త యాదగిరి, కొత్తూరు సాయి, బాలమణి, గంగారం, లెగల రాజు లక్ష్మణ్, రామస్వామి, రాజు, సాయిలు, లావణ్య, రేణుక, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు

# వారం రోజుల్లో పూత మామిడి చెట్లకు వేలం వేస్తాం.

**-జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి జ్యోతి**

**నాగిరెడ్డిపేట్,మార్చి5(ప్రజాజ్యోతి):**

వారం రోజుల్లో మాల్తుమ్మెద ఉద్యాన క్షేత్రంలో గల పూత ఉన్న మామిడి చెట్లకు వేలం పాట నిర్వహిస్తామని జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి జ్యోతి అన్నారు.గురువారం మండలంలోని మాల్తుమ్మెద ఉద్యాన క్షేత్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాల్తుమ్మెద ఉద్యాన క్షేత్రంలో రూ.69 వేలతో పిచ్చి మొక్కలను తొలిగించి దానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చామని,ఈ క్షేత్రంలో 250 మామిడి చెట్లు ఉన్నాయని,ఈ మామిడి చెట్లు ప్రస్తుతం పూతలో ఉన్నాయని,వారం రోజుల్లో వాటిని వేలం పాట నిర్వహిస్తామని ఆమె తెలిపారు.జిల్లాలో 25 వందల ఏకరాలలో ఆయిల్ పామ్ పంట లక్ష్యంగా ఉందని,అందులో 15 వందల ఎకరాలల్లో మంజూరు చేసి,928 ఎకరాలలో ఆయిల్ పామ్ పంటలు సాగు చేస్తున్నామని ఆమె తెలిపారు.90 శాతం సబ్సిడీపై రైతులకు కూరగాయల మినికిట్ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని,వీటిని త్వరలో అందిస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆమె వెంట మాల్తుమ్మెద ఉద్యాన క్షేత్ర అధికారి సంతోషరాణి ఉన్నారు.



# పోలీసుల విధులకు ఆటంకం .ఒకరిపై కేసు నమోదు

**నాగిరెడ్డిపేట్,మార్చి5 (ప్రజాజ్యోతి):**

పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా,పోలీసులపై దాడి చేసిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయ సమీపంలో సంగారెడ్డి జిల్లా టేక్మాల్ మండలానికి చెందిన చింత బాలరాజు అనే వ్యక్తి మద్యం మత్తులో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ హంగామ చేస్తున్నాడు.దింతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విధుల్లో ఉన్న సురేష్ గౌడ్ తన సిబ్బందితో కలిసి అతన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందిని అడ్డుకుని అసభ్య పదజాలంతో దూషిస్తూ చేతులతో దాడి చేశాడు.దింతో కానిస్టేబుల్ సురేష్ గౌడ్ పిర్యాదు మేరకు పోలీసుల విధులకు ఆటంకం కలిగినందుకు గాను కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు

# కుటుంబ సమస్యలతో యువకుడు ఆత్మహత్య



కామారెడ్డి రూరల్ మార్చి 5 ప్రజా జ్యోతి

దేవన్పల్లి పి.ఎస్ పరిధిలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గాయత్రి నగర్ కాలనీకి చెందిన వంగ సాయిబాబా (33) అనే యువకుడు కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల వివరాల ప్రకారం వంగ సాయిబాబా తండ్రి రామచంద్రం, కులం పద్మశాలి. వృత్తిరీత్యా బీడీ కంపెనీలో టేకేదార్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు.

ఇటీవల కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురైన సాయిబాబా ఈరోజు ఉదయం తన నివాసంలోనే సీలింగ్ ఫ్యాన్కు ఉరివేసుకుని మృతి చెందాడు. ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు గమనించి స్థానికులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే దేవన్పల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.

ఈ ఘటనపై మృతుడి భార్య వంగ మానస ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవన్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో గాయత్రి నగర్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అధిక ధరలకు యూరియా విక్రయాలపై స్పందన

## - చర్యల కోసం జిల్లా వ్యవసాయ అధికారికి లేఖ
## -దుకాణా యజమానికి షోకాజ్ నోటీసులు జారీచేసిన వ్యవసాయ శాఖ

నాగిరెడ్డి పేట్,(ఎల్లారెడ్డి)మార్చి5 (ప్రజాజ్యోతి):

అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న డీలర్ పై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరిన విషయాన్ని క్షుణ్ణంగా బుధవారం ప్రజా జ్యోతి దినపత్రికలో "అధిక ధరకు యూరియా విక్రయాలు".రైతుల పక్షాన పత్రికాముఖంగా ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిన విషయం విధితమే.అయితే ఈ శీర్షికపై వచ్చిన కథనాన్ని ప్రభుత్వం స్పందించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చర్య నిమిత్తమై సమాచార పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ వారికి తెలుపుతూ అదేవిధంగా జిల్లా కలెక్టర్ కామారెడ్డికి వార్త కథనాన్ని విన్నవించడం జరిగిందని కామారెడ్డి పౌర సంబంధాల శాఖ తెలిపింది.ఈ విషయంపై మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నర్సింహా ట్రేడర్స్ కు షోకాజ్ నోటీసులు జారీచేసి తదుపరి చర్యలు డీలర్ ఇచ్చిన వివరణను బట్టి కొనసాగుతాయని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ తెలిపారు.ఈ విషయంపై ప్రజల పక్షాన ప్రజాజ్యోతి దినపత్రిక ఎల్లవేళలా అనునిత్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పత్రికాముఖంగా తెలిపారు.దింతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.


ప్రజాజ్యోతి
05 Mar 2026 - Page 7
గురువారం 5 మార్చి 2026 ప్రజాజ్యోతి 7
-రూ.269 కి ఇవ్వాల్సిన బస్తా.. ఇష్టారాజ్యంగా విక్రయాలు
-వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేసిన రైతులు
-దుకాణానికి షోకాజ్ నోటీసు జారీ
అధిక ధరలకు యూరియా
విక్రయాలు
నాగిరెడ్డిపేట్,మార్చి04(ప్రజాజ్యోతి)
అధిక ధరకు యూరియా విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి


# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ సామాగ్రి పంపిణీ.


దాత, ఎల్లంపేట కాసాల వికాస్ గౌడ్ ఒకటవ వార్డు మెంబర్..



కామారెడ్డి ప్రతినిధి మార్చి 05. (ప్రజాజ్యోతి)

మాచారెడ్డి మండలంలోని, ఎల్లంపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు, డా,, లోయపల్లి అనిత - నర్సింగ్ రావు, మాచారెడ్డి మాజీ ఎంపీపీ ఆదేశాల మేరకు, ఎల్లంపేట ఒకటో వార్డు మెంబర్, కాసాల వికాస్ గౌడ్, విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్టేషనరి సామాగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. ఎల్లంపేట గ్రామాలలోని జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష కిట్టులను అందజేయడం అభినందనీయమని, హెడ్మాస్టర్ వెంకటరమణ చారి వారి ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు శ్రద్ధ, పట్టుదలతో పరీక్షలు రాసి, పాఠశాలకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని వికాస్ గౌడ్ కోరారు. విద్యార్థులకు ప్రోత్సవం ఇవ్వడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఇది విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, మంచి ఫలితాలు సాధించడానికి సహాయపడుతుందని ఉపాధ్యాయులు, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బట్టు అరుణ్, కుంచం గోపి, నక్క సాయి కిరణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సిరికొండలో ముదిరాజుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 5 (ప్రజాజ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో సంప్రదాయ వేషధారణలో బోనాలు ఎత్తుకొని పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. డప్పుల మోగింపులతో, జాతర వాతావరణంలో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పల్లె రాజులు మాట్లాడుతూ శుక్రవారం ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం యజ్ఞం, మధ్యాహ్నం అన్నసత్రం, సాయంత్రం పోచమ్మ ఆలయం నుండి పెద్దమ్మ ఆలయం వరకు బోనాలను తీసుకెళ్లే కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ గ్యామ శోభన్, సొప్పరి బాలయ్య, గ్యామ మోహన్, బోధనపు రమేష్, కుంటేన్న, ఎర్రన్న, పెంటయ్య, మోహన్, సురేష్, లింబాద్రి, గ్యామ సంజీవ్, గోరువంతుల జలంధర్, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగింది.



# హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 05. (ప్రజాజ్యోతి)**

గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆవిష్కరించారు

ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ , జిల్లా పరిషత్ సీఈవో , ఆర్డిఓ వీణ, రంగ వెంకటేశ్వర్ గౌడ్జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. గమనిక స్పోర్ట్స్ స్కూల్ కి సంబంధించిన ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తేదీని ఈ నెల 12.03.2026 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య...



**నాగిరెడ్డిపేట్,మార్చి5 (ప్రజాజ్యోతి):**

కుటుంబ కలహాలతో కలత చెంది ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నాగిరెడ్డిపేట మండలంలో వాడి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వాడి గ్రామానికి చెందిన పోల్కంపేట అంజయ్య(42) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవాడని 15 సంవత్సరాల క్రితం నింగాసానిపల్లికి చెందిన జ్యోతితో వివాహం జరగగా,వీరికి నలుగురు సంతానం కలరు.ఇంట్లో తరచూ ఈ దంపతుల మధ్య గొడవలు జరుగుతుండేవి,గత నెల ఫిబ్రవరిలో గొడవ జరగడంతో మృతుడి భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో ప్రతినిత్యం భార్య పిల్లను తలుచుకుంటూ మానసికంగా బాధపడేవాడని,ఇంట్లో ఎవరూ లేని సమయంలో మృతుడు అంజయ్య ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లి శ్యామల ఫిర్యాదులు పేర్కొన్నారు.తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇంచార్జి పంచాయితీ కార్యదర్శిని మార్చాలి

## -ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామస్థుల వినతి

**నాగిరెడ్డిపేట్,మార్చి5(ప్రజాజ్యోతి);**

ఇంచార్జి పంచాయితీ కార్యదర్శిని మార్చాలని గురువారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామస్థుల వినతి అందజేశారు.నాగిరెడ్డిపేట్ మండలంలో తాండూర్ గ్రామ పంచాయతీ మేజర్ పంచాయితీ కాగా ఈ పంచాయితీకి విధుల నిర్వహిస్తున్న తిరుపతి రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆ గ్రామపంచాయితీకి ఇంచార్జి పంచాయతీ కార్యదర్శిగా అక్కంపల్లి పంచాయితీ కార్యదర్శి కిష్టయ్యను అధికారులు కేటాయించారని,కానీ ఈ పంచాయతీ కార్యదర్శి సమయ పాలనా పాటించడం లేదని,ఏదైనా పనులకు సంప్రదిస్తే సమస్యలు ప్రజలకుఅనేక రకమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## కచ్చియాన్ మసీద్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీపీ పి. సాయి చైతన్య





**నిజామాబాద్ రూరల్: మార్చి, 5 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ పట్టణంలోని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచ్చియాన్ మసీద్‌లో మసీద్ కమిటీ అధ్యక్షుడు యాసిన్ భాయ్ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందును ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మేహిమాన్ హజ్జి నిర్వహించిన దువాలో పాల్గొన్న అనంతరం సీపీ ఉపవాస విరమణ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా ఆత్మపరిశీలనకు, మనస్సును పరిశుభ్రం చేసుకునేందుకు అవకాశం కల్పించే పవిత్ర కాలమని తెలిపారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సోదరభావం, సహనశీలత వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింతగా ప్రతిఫలిస్తాయని అన్నారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.

అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి నిజామాబాద్‌కు జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మరియు నిజామాబాద్ డివిజన్ ఇంచార్జి మస్తాన్ అలీ, ట్రాఫిక్ సీఐ ప్రసాద్, వన్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ రఘుపతి, మసీద్ కమిటీ అధ్యక్షుడు యాసిన్ భాయ్, వైస్ ప్రెసిడెంట్ ఆఫీస్ బాయ్, సెక్రటరీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం నిర్వహణ






**నిజామాబాద్ రూరల్: మార్చి, 5 (ప్రజాజ్యోతి)**

తప్పని పరిస్థితుల్లో ఈ వృత్తిని ఎంచుకున్న మహిళలు తమ తరం వరకే దీనిని పరిమితం చేసి, భవిష్యత్ తరాలకు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారి డి. పద్మ అనిల్ పేర్కొన్నారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్‌వాడిలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ ద్వారా గురువారం అంతర్జాతీయ మహిళా సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారి డి. పద్మ అనిల్ హాజరయ్యారు. సీపీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని కుటుంబ పరిస్థితుల వల్ల మహిళలు ఈ వృత్తిని ఎంచుకుని కుటుంబాన్ని పోషించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అయితే ఇదే వృత్తిని భవిష్యత్ తరాలకు కొనసాగించకుండా పిల్లల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. తమ పిల్లలు మంచి విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరేలా తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు.

అలాగే సెక్స్ వర్కర్లకు కూడా ప్రత్యేక హక్కులు ఉన్నాయని తెలిపారు. వారి హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ, షీ టీమ్స్, భరోసా సెంటర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. తమ వద్దకు వచ్చే వ్యక్తులు మత్తు పదార్థాలు సేవించి వస్తే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో స్నేహ టి.ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సిద్ధయ్య, జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు ఏ. పురుషోత్తం, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఏ. వికాస్, డీపీఎం సుధాకర్, సీపీఓ మొయిజ్ అహ్మద్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, స్నేహ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు తాటి వీరేశం గుప్తా, ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్య వెంకటేశ్వరరావు, టి.ఐ ప్రాజెక్ట్ మేనేజర్ శివ, ఎస్ఎస్‌కే మేనేజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విశేష సేవలు అందించిన సిబ్బంది, పీర్ ఎడ్యుకేటర్లు, కార్యాలయ సిబ్బంది మరియు మహిళా సెక్స్ వర్కర్లను సన్మానించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాదు రూరల్: మార్చి 5 (ప్రజాజ్యోతి):**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని డిచ్పల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా గంగాధర్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలకరించి వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు అమృతపూర్ గంగాధర్, శ్యాంసన్, ధర్మగౌడ్, వాసు, పోలసాని శ్రీను, రామచందర్ గౌడ్, నర్సయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గీత దాటితే వాత తప్పదు

**దర్పల్లి:మార్చ్/06(ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల్ హొన్నాజిపేట్ గ్రామంలో కొత్త గా ఇల్లు నిర్మించాలంటే గ్రామపంచాయతీ, వీడిసి నుండి అనుమతి పొందాలి అనుమతి లేకుండా టాయిలెట్, ర్యాంప్, మెట్లూ, కాంపౌండ్ వాల్, ఇతర నిర్మాణాలు చేయాకూడదుతెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం అనుసరించి అనుమతులు పొందవలెనుపై నియమాలు పాటించకుండా ర్యాంప్, మెట్లు, డ్రైనేజీ లాంటి కొత్త నిర్మాణాలు చేపట్టిన చొ సొంతదారుడు లేదా మేసిత్రి కి ?1,00,000 (ఒక లక్ష రూపాయలు) వరకు జరిమాన విధించబడును లేదా నిర్మాణపనులు నిలపివేయబడతాయి

ఈ కట్టుబడి కి గ్రామపంచాయతీ పాలకవర్గం, వీ డి సి కలిసి నిర్ణయించిన ఈ నిబంధనకు వ్యతిరేకంగా మాట్లాడినట్లయితే వారికి కూడా జరి మానామన విధించబడుతుందనీ అంటున్న గ్రామపంచాయతీ విడిసి

## 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమానికి మండలంలో సన్నాహక సమావేశం

### గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచనలు



**మెండోరా: మార్చి 05 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు మెండోరా మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయస్వామి పాల్గొని ప్రజాపాలన కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, సంక్షేమ పథకాల అమలు వేగవంతం చేయడం, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీఓ భరత్ చంద్ర, సూపరింటెండెంట్, అలాగే మండలంలోని పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలని స్పెషల్ ఆఫీసర్ పేర్కొన్నారు.

## మండల స్థాయి అధికారుల సమావేశం

**కమ్మర్ పల్లి మార్చ్ 5,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో, పంచాయతీ కార్యదర్శులతో రాబోయే వేసవి కాలంలో చేపట్టబోయే చర్యలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, 6.3.26 నుండి 99 రోజులపాటు చేపట్టబోయే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అంశాలపై అందరికీ దిశానిర్దేశం చేసినట్లు మండల ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, ఎంపీవో, లు పాల్గొన్నారు.





# ప్రభుత్వ డీడీ ల పేరుతో ప్రైవేట్ తరహాలో ఇసుక తరలింపు.

**ధర్పల్లి లో ఇసుకపై లావాదేవీలా ముచ్చట హాట్ టాపిక్...**

**ప్రభుత్వ ఖజానాకు గండిపడ్డాట్లేనా?**

**కలెక్షన్ ఏజెంట్లుగా మారిన గ్రామపంచాయతీ సిబ్బంది, వీడీసీ.**

**విషయం బయటకు రావడంతో అప్రమత్తమమైన రెవెన్యూ అధికారులు.**

నిజామాబాద్ రూరల్ ధర్పల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ, వీడీసీ ఆధ్వర్యంలో గురువారం కొనసాగిన ఇసుక ట్రాక్టర్ ట్రిప్పుల వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామపంచాయతీ,వీడీసీ అన్ని తామై ఇసుక వ్యవహారాలు కొనసాగించగా వారి ఊహగానాలకు చిక్కు ఎదురైంది. ఇసుక తరలింపులు చేపట్టే ప్రాంతంలో గ్రామపంచాయతీ సిబ్బంది తో పాటు వీడిసి సభ్యులు వివిధ రకాల కౌంటర్లను ఏర్పాటు చేసి ఇసుక ట్రాక్టర్ల వద్ద ఏక్స్ట్రా డబ్బులను వసూలు చేయడానికి కలెక్షన్ ఏజెంట్లుగా మారిన సంఘటన ధర్పల్లిలో కొనసాగుతున్న తతంగం. ఇంటి నిర్మాణానికై అవసరమగు ఇసుక అనుమతుల కొరకు ఇంటి యజమానులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడానికి వీలు లేకుండా ప్రత్యేక తరహాలో గ్రామపంచాయతీ హుకుం జారీ చేయడంతో చేసేది ఏమిలేక ఇంటి యజమానులు కొంతకాలంగా ఇసుక లేక ఇంటిపనులు ఆగిపోవడంతో ఇసుక కోసం హడావిడిగా గ్రామపంచాయతీకి చేరుకొని ఒక్కొక్కరు డీడీ ల కోసం వేల రూపాయలను అందజేశారని గ్రామంలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు ఇసుక అవసరమగు ఇంటి యజమానులే నేరుగా రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఒక ప్రక్క సూచిస్తుంటే మరో ప్రక్క మరో తతంగం కొనసాగడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మన ఇసుక వాహనం ప్రభుత్వ పోర్టల్ లో ధర్పల్లి పేరు లేకపోవడంతో ధర్పల్లి రెవెన్యూ అధికారులు ప్రభుత్వ డీడీ లతో ఇసుక తరలింపునకు అనుమతులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇదే అలుసుగా చేసుకున్న గ్రామపంచాయతీ, వీడీసీ ఇంటి యజమానుల వద్ద ఇసుక ట్రిప్పుల కొరకు ముందస్తుగానే డబ్బులను వసూలు చేస్తూ ఇంటి యజమానులకు బదులుగా, డీడీ లు తామే తీసి అవసరమైన వారికి ఇసుక తరలింపులు చేపడతామని చెప్పడమే కాక ట్రాక్టర్ యజమానులు సైతం చెప్పిన వారికే ఇసుక పొసే విధంగా కఠినమైన ఆంక్షలు విధించడంతో కొందరు ట్రాక్టర్ యజమానులు వారి బంధు మిత్రులకు ఇసుకను ఉచితంగా అందివ్వడానికి వీలు పడడం లేదంటూ వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. చివరకు రెవెన్యూ అధికారులను తామే చూసుకుంటామని భరోసా కల్పించడంతో నమ్మిన ఇంటి యజమానులకు నిరాశ మిగిలింది. ప్రభుత్వ డీడీ ల పేరుతో కొంత మేరకు అవినీతి జరిగిందని సదరు విలేకరులు రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా ఈ కాస్త సమాచారం జిల్లా యంత్రాంగం కు చేరవేయడంతో అవినీతి కుంభకోణం బట్టబయలు కావడంతో స్పందించిన రెవెన్యూ అధికారి ఇసుక తరలింపు ప్రదేశానికి వెళ్లి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఎక్కడికి అక్కడే ఆపివేయడంతో ఎక్కడో అవకతవకలు జరిగినాయి



అని భావించిన స్థానిక ప్రజలు గ్రామపంచాయతీ, వీడీసీపై పలు విమర్శలు చేయడం ధర్పల్లిలో చర్చనీయ అంశంగా మారింది. ప్రయివేట్ తరహాలో ప్రభుత్వ డీడీ లు మండల పరిధిలో జరిగిన ఇసుక ట్రిప్పుల లెక్కల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం స్థానికంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.

స్థానికుల సమాచారం ప్రకారం మండల పరిధిలో సుమారు 50 ట్రాక్టర్లు వాగుల ఇసుక కోసం పనులు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ట్రాక్టర్‌కు సగటున 5 ట్రిప్పులు చొప్పున మొత్తం దాదాపు 250 ట్రిప్పులు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ట్రిప్పుల ద్వారా సుమారు రూ. 2,93,500 వరకు డబ్బులు వసూలు చేసినట్లు గ్రామాల్లో చర్చ సాగుతోంది. అయితే ఈ మొత్తం ప్రైవేట్‌గా వసూలు అయ్యిందా, లేక ప్రభుత్వ ఖజానాకు జమ అయ్యిందా అనే విషయంలో స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి. ఇదిలా ఉండగా ట్రిప్పుల ద్వారా వచ్చిన డబ్బుల లెక్కలు ఏమిటి? ఎవరెవరి ద్వారా వసూలు చేశారు? ఆ డబ్బులు అధికారికంగా ప్రభుత్వ ఖాతాలో జమ అయ్యాయా లేదా? అనే ప్రశ్నలు స్థానిక ప్రజలలో వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం బయటకు రావడంతో ధర్పల్లి మండల కేంద్రంలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. కొంతమంది గ్రామస్థులు ఈ వ్యవహారంపై సంబంధిత శాఖ అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రిప్పుల వివరాలు, వసూలైన డబ్బుల లెక్కలు, ఆ మొత్తాన్ని ఎక్కడికి జమ చేశారనే విషయాలను అధికారికంగా వెల్లడించాలని కోరుతున్నారు. అధికారుల నుండి స్పష్టమైన సమాధానం రాకపోతే ప్రజల్లో అనుమానాలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడిస్తేనే ఈ వ్యవహారంపై ఉన్న సందేహాలు తొలగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం ధర్పల్లి మండలంలో ఈ ఇసుక ట్రాక్టర్ ట్రిప్పుల వ్యవహారం గ్రామస్థులు,ప్రజాప్రతినిధులు,అధికారుల మధ్య చర్చకు కారణమైంది.

## కొడుకును నరికి చంపిన తండ్రి

**-గంజాయి కి అలవాటు పడడంతోనే ఈ ఘటన**

**-విలేకరుల సమావేశంలో సిఐ వినోద్ ఎస్సై సందీప్ స్పష్టీకరణ**



ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చి. 5

ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. కన్న కొడుకు గంజాయికి అలవాటు పడి మత్తుకు బానిసై నిత్యం డబ్బులు ఇవ్వాలని వేధిస్తూ ఉండడంతో బుధవారం రాత్రి తన కన్న కొడుకు కొత్తోల్ల భాను ప్రకాష్ ను తండ్రి కిషన్ గొడ్డలితో నరికి చంపాడు. బుధవారం రాత్రి కూడా డబ్బులు ఇవ్వాలని వేధించడంతోనే ఈ సంఘటన జరిగినట్లు బాధితులు తెలిపినట్లు సమాచారం. అనంతరం స్థానిక ఇందల్వాయి పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులకు లొంగిపోయాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది వివరాల్లోకి వెళితే కన్న కొడుకును చంపిన ఘటన పైన డిచ్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ ఇందల్వాయి ఎస్సై జి సందీప్ల విలేకరుల సమావేశంలో సిఐ వినోద్ మాట్లాడుతూ తరచుగా తన కుమారుడు భాను ప్రకాష్ గంజాయి మత్తుకు బానిసై ఇంట్లో తరచుగా డబ్బుల కోసం వేధిస్తుండేవాడని విచారణలో తేలిందని తెలిపారు. నిన్న రాత్రి బుధవారం జరిగిన సంఘటన సమయంలో మృతి భాను చెందిన వ్యక్తి తల్లి జక్రాన్ పల్లి లో ఉండడంతో సమాచారం అందించడంతో సొంత గ్రామానికి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సిఐ,ఎస్ఐలు తెలిపారు.



## ఓ లీడర్ మా వెనుక ఉన్నాడు చంపేస్తాం ఏమైనా చేస్తాం

# అన్ని ఆయనే చూసుకుంటాడు

**బోధన్ పట్టణంలో పేరుగాంచిన విద్యాసంస్థల ఓ లీడర్ పేరుతో చంపేస్తామని హెచ్చరికలు**

**ఓ లీడర్ పేరుతో చంపేస్తానని నిర్వహకులు**

**బెదిరించడంతో సూసైడ్ లెటర్ రాసివెళ్లి పోయిన సారు**

బోధన్ పట్టణంలో ఆ విద్యాసంస్థ నిర్వాహకులు ఓ లీడర్ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తుంద్రు అంటూ బాధితుల ఆరోపణబోధన్ ఆర్ సి ప్రజా జ్యోతిబోధన్ పట్టణంలో ఓ విద్యాసంస్థ నిర్వాహకులు అందులో పని చేసే వారి పట్ల బోధన్ పట్నంలోని ఓ పేరుగాంచిన లీడర్ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తుంద్రు అని రూమ్ లో వేసి కొడతామని, రూములో వేసి చంపేస్తామని బెదిరింపులు చేస్తున్నారు అంటూ వారి బెదిరింపులు అరాస్మెంట్కు తట్టుకోలేక విద్యాసంస్థల పనిచేసే వారు అయినా తాము వెళ్లిపోయినట్టు బాధితులు తమ గోడును తెలపడం జరిగింది. బోధన్ పట్టణంలో పేరుగాంచిన ప్రముఖ విద్యా సంస్థ ఆ సంస్థలో , ఆ సంస్థ వ్యవస్థాపక నిర్వాహకులు గతంలో ఉన్నప్పుడు చాలా మంచిగా ఉండేది, పేరు కూడా రాష్ట్రంలోనే ఒక మారు మోగింది, విద్యా విషయంలో చాలా పేరుగాంచింది అనేది చర్చ, ఆ విద్యాసంస్థ వ్యవస్థాపక నిర్వాహకులు ఉన్నప్పుడు అందరితో కలిసిమెలిసి ఉండేవారని అందరి నోట్లో ఉన్న మంచి సారు అని అలాంటి సారు ప్రస్తుతం లేకపోవడంతో వారికి చెందిన కుటుంబ సభ్యులు మాత్రం అరెస్టుమెంటు అందులో పని చేసే కొంతమంది పట్ల చేస్తున్నారు అని విమర్శలు వినిపిస్తున్నాయి, సదరు ఆ వ్యవస్థాపక నిర్వాహకులు ఉన్నప్పుడు ఆ విద్యాసంస్థ బోధన్ పట్టణంలోని అందరికీ పోటీగా నిలబడిందని , అన్ని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మంచి పేరు సంపాదించిన ఆ పాఠశాల ప్రస్తుతం ఆయన లేకపోవడంతో సంస్థ యొక్క కరిష్మా పడిపోయిందా అనే ప్రశ్నల విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఆ విద్యా సంస్థ యొక్క పేరును డామేజ్ చేయడానికి పన్నాగాలు పన్నుతుంటే బయటి వారికి అలాంటి శ్రమ లేకుండానే ఆయన యొక్క కుటుంబ సభ్యులే డ్యామేజ్ చేయడంలో ప్రత్యక్షంగా పరోక్షంగా కారకులు అవుతున్నారా అనే విమర్శలు మాత్రం జోరుగా వినిపిస్తున్నాయి, ఈ విషయాలన్నీ బయటికి పొక్కడంతో, డ్యామేజ్ చేయాలనుకున్న వారికి చాలా సంతోషంగా పండుగ చేసుకుంటున్నారు అనేది చర్చ మాత్రం వినిపిస్తుంది. గతంలో ఉన్న వ్యవస్థాపక నిర్వాహకుల యొక్క కుటుంబ సభ్యుల యొక్క అరస్మెంటు కొంతమంది పై రోజురోజుకు విపరీతమవుతుంది అని అయితే ఈ అరస్మెంటు ఆకాశానికి అంటి చంపేస్తాము, రూమ్ లో వేసి కొడతాము అనేదాకా వచ్చింది అనేది చర్చ, జరుగుతుంది, సదురు వ్యవస్థాపక నిర్వాహకులు ఉన్నప్పుడు పెట్టుబడి పెట్టి నెలకు పనిచేస్తున్న ఓ సారు కష్ట నష్టాలు వచ్చినప్పుడు సదరు ఆ సారు అండదండలుగా ఉండేవారు అని, ప్రస్తుతం వారు లేకపోవడంతో ఆ సారుకు కష్టాలు మొదలయినాయి, నష్టం రావడంతో ఆయనకు ఏమీ తోచడం లేదు సుమారు 10 లక్షల వరకు నష్టం వచ్చిందని ఆ నష్టం వచ్చిన ఇంకా డబ్బులు ఇవ్వాలని, వ్యవస్థాపక నిర్వాహకులు వారి కుటుంబ సభ్యులు అరాస్మెంట్ చేస్తున్నారని రూమ్లో వేసి కొడతామని చంపేస్తామని బెదిరింపులు చేస్తున్నారని అది కూడా ఒక బోధన్ పట్టణంలో పేరుగాంచిన లీడర్ పేరుతో బెదిరింపులు చేస్తున్నారని వాపోతున్నారు, అసలు ఆ బోధన్ పట్టణంలో పేరుగాంచిన ఆ లీడర్ ఎవరు? ఆ లీడర్ కు ఈ విద్యాసంస్థకు పని ఏమిటి, ఎందుకు ఆయన పేరు తీసుకొని బెదిరింపులు చేస్తున్నారు చంపేస్తామని హెచ్చరికలు చేస్తున్నారు, ఈ బెదిరింపుల వలన ఎందుకు అందులో పని చేసేవారు పరారీ అయితున్నారు కారణం ఏమిటి, ఈ బెదిరింపుల వల్ల ఓ సూసైడ్ లెటర్ రాసి ఓ సారు మాత్రం వెళ్ళిపోయినట్టు చర్చ జరుగుతుంది ఆ సారు కొంతమంది సిబ్బందికి సుమారు 50 వేల రూపాయలు బకాయి ఉన్నట్టు, అందులో పని చేసేవారు సుమారు కొంత మంది డబ్బులు రాక లబోదిబోమంటున్నారు వారికి బకాయి సుమారు 50 వేల వరకు ఉంటుందని ఆ యాభై వేల రూపాయలు త్వరలో ఇస్తాము అన్న ప్రస్తావన మాత్రం జరుగుతుంది. ఏది ఏమైనా సదరు విద్యాసంస్థల వ్యవస్థాపక నిర్వాహకులు ఉన్నప్పుడు చాలా బాగుండేదని ఆయన లేకపోవడంతో ఆ విద్యాసంస్థ నిర్వహణ గాడి తప్పిందని వారి కుటుంబ సభ్యులు మాత్రం అరాస్మెంటు చేస్తూ ఇబ్బంది పాలు చేస్తున్నారు అని అందులో పని చేసేవారు ఇప్పటికే వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉన్నారని ఏది ఏమైనా ఓ మంచి పేరు ఉన్న విద్యాసంస్థ అందులో వ్యవస్థాపక నిర్వాహకులు ఉన్న ఆయన మంచితనం ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యులు చెరిపి వేస్తున్నారా లేక నిలబెట్టుతారా ఆ లీడర్ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ ఏమి చేయబోతున్నారు ఎందుకు ఇలా చేస్తున్నారు అనేది ప్రస్తుతం హార్ట్ చర్చగా బోధన్ పట్టణంలో జరుగుతుంది ఇంకా కొన్ని విషయాలు త్వరలో బయటికి.

# వర్ని బస్టాండ్ లో ఆర్టీసీ టీం హల్చల్

**మా స్థలంలో మీరెవరు కట్టడాలు కట్టడానికి**

**వర్ని బస్టాండ్ ప్రాంగణంలో కట్టడాలను అడ్డుకున్న ఆర్టీసీ టీం**



**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ టీం సుమారు వందల మంది భారీగా బస్టాండ్ ప్రాంగణంలోకి ప్రత్యేక వాహనంలో వచ్చి కట్టడాలను అడ్డుకున్నారు. వర్ని జిపి వారు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ అనుమతి లేకుండా ఆర్టీసీ పరిధిలో ఉండే స్థలంలో అక్రమ కట్టడాలు కడుతున్నారని అన్నారు. ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ సుమారు మూడు ఎకరాలకు పైగా తమ ఆర్టీసీకి సంబంధించిన స్థలం ఉందని ఈ స్థలంలో వర్ణి జిపి వారు తమకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా కట్టాలు కడుతున్నారని ఇది సక్రమమైన పద్ధతి కాదని అడ్డుకున్నారు, దీంతో బస్టాండ్ ప్రాంగణంలో ఘర్షనాయితమైన వాతావరణం నెలకొంది. గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిలు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఏ విధంగా కట్టడాలకు కాంట్రాక్టర్కు అనుమతి ఇస్తారని ఇప్పటికే కట్టడాలు సగం వరకు చేయటం జరిగిందని ఇంకా పూర్తిచేసే దశలో ఉన్నారని ఆర్టీసీ సంబంధించిన స్థలంలో కట్టడాలు ఏ విధంగా కడతారు ఆపివేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున బుద్ధి చెప్తామని హెచ్చరికలు చేశారు. పంచాయతీ కార్యదర్శి వచ్చి సమాధానం చెప్పాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతుందని పెద్ద ఎత్తున నిలదీయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చి ఇరువురిని సముదాయించే యత్నం చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు వచ్చి ఈ స్థలం ఎవరిది ఎంత మొత్తం కొలతలు చేసిన తర్వాతనే కట్టడాలు ప్రారంభించాలని డిసైడ్ చేయడం జరిగింది, కోటగిరి ఎస్సై సునీల్ కుమార్ తో పాటు పోలీసు బలగాలు అదే విధంగా ఆర్టీసీ పోలీసు బలగాలు భారీ ఎత్తున చేరుకోవడం జరిగింది ఇరువు వర్గాల వారికి సముదాయించి శాంతింప చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఏలేటి సుబ్బారావు గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామపంచాయతీకి సంబంధించింది అదేవిధంగా గ్రామానికి సంబంధించిన సుమారు మూడు ఎకరాలకు పైగా భూమిని ఆర్టీసీ బస్టాండ్ వెనక్కి వెళ్ళిపోతుందనే విషయంలో అందరూ ఆలోచించి ఈ భూములు ఆర్టీసీ వారికి అప్పగించడం జరిగిందని అన్నారు. ఆర్టీసీ స్థలం పక్కన రామాలయం స్థలం అదేవిధంగా ఆంజనేయ స్వామి ఆలయ భూములు ఉన్నాయని అన్నారు. బస్టాండు స్థలంలో జిపి వారికి స్థలం ఉండడంతో, జిపి వారు షెడ్డులు వేసి గ్రామపంచాయతీ ఆదాయం కోసం అద్దెకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ 1988 సంవత్సరంలో ఒక ఎకరం 20 గుంటల స్థలం ఆర్టీసీ వారికి ఇవ్వడం జరిగిందని అన్నారు. మొత్తం 2:30 ఎకరాలలో ఒక ఎకరం 20 గుంటలు ఆర్టీసీ వారికి ఇవ్వగా మిగతా భూమి గ్రామ పంచాయతీకి సంబంధించింది అని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం 28 –12" 2025 నాడు గ్రామ పరిచయాలు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆమోదం తెలపడం జరిగిందని అన్నారు అదేవిధంగా మూడు ఒకటి 2026 నాడు గ్రామపంచాయతీ సమావేశం నిర్వహించి తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు ప్రయాణికుల శ్రేయస్సు కోసమే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం మంచిగా శుభ్రంగా చేయడం జరుగుతుందని అన్నారు .ఆర్టీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు నెల నెల పదివేల రూపాయలు అద్దె రూపంలో వస్తున్నప్పటికీ నిర్వహణ సరిగా లేక ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సు కోసం ప్రయాణికుల శ్రీ యేసు కోసం నిర్మాణం చేస్తున్నామని అన్నారు అయితే దీనిపై వచ్చిన ఆదాయం కూడా ఆర్టీసీ తీసుకున్న ఇబ్బంది లేదని తాము సైతం ఆర్టీసీ వారికే ఆదాయం తీసుకోవాలని చెబుతున్నామని తెలిపారు. సులబ్ కాంప్లెక్స్ జిపి ఆధ్వర్యంలో నిర్మాణం కోసం ప్లాన్ చేస్తున్నామని అన్ని లీగల్ గా పత్రాలు ఉన్నాయని అయినప్పటికీ తమల్ని అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు, గ్రామపంచాయతీ స్థలంలోనే కట్టలు కడుతున్నామని ఆర్టీసీ వారి స్థలం కొలుచుకొని వారి స్థలం వారు ఉంచుకోవాలని వారి స్థలంలో తాము వెళ్తలేదని, ఒకవేళ కొలతలు చేసిన తర్వాత వారి స్థానంలో ఉంటే కట్నాలు ఆపివేస్తామని స్థలంలోనే సులబ్ కాంప్లెక్స్ కట్టడాలు జరుగుతుందని అన్నారు ప్రజల కోసం ప్రయాణికుల కోసం కడుతున్నామని అన్నారు. బస్టాండ్ ప్రాంగణంలో గత సర్పంచు నేమాని నాగమణి బుజ్జి ఉన్నప్పుడు ఎంతో మంచిగా ఉండేదని క్లీన్ గా ఉండేదని బస్టాండ్ నిర్వాణ కూడా సక్రమంగా ఉండేదని ఎంతో ఇంట్రెస్ట్ గా పనిచేసే ప్రజలకు ప్రయాణికులకు మంచి సేవలు అందించడం జరిగిందని ప్రస్తుతం వాటి గురించి పట్టించుకునే నాథుడు లేరని ఏది ఏమైనా సర్పంచ్ నాగమణి బుజ్జి సేవలు చీరస్మనీయంగా ఉండిపోతాయని అలా పని చేసేవారు అరుదుగా అయిపోయారు అని ప్రజలు అనుకుంటున్నట్టు జరుగుతుంది. ఒకవేళ గత సర్పంచి నాగమణి అదేవిధంగా వారి శ్రీవారు బుజ్జి ఉంటే ఇలాంటి పరిస్థితులు ఉండవు అని గ్రామ పరిపాలన వారికే సాధ్యం అవుతుందని ప్రజలు కూడా వారి నాయకత్వాన్ని కోరుకుంటున్నట్టు చర్చలు వినిపిస్తున్నాయి.

## డ్రైవర్లకు కంటి, చెవి వైద్య పరీక్షలు



**నిజామాబాద్ రూరల్: మార్చి, 5 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్--అలైవ్" కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ బోధన్ సహకారంతో అంబులెన్స్, ఆర్టీసీ, స్కూల్ బస్సు మరియు ఆటో డ్రైవర్లకు కంటి, చెవి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణురాలు డా. బెనిట జాన్, ఆడియాలజిస్ట్ డా. బిపిన్ డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు.

ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్లపై సురక్షితంగా వాహనాలు నడపడానికి డ్రైవర్లకు కంటి చూపు, వినికిడి సరిగా ఉండటం చాలా అవసరమని తెలిపారు. డ్రైవర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి భశ్వేశ్వర్ రావు, విద్యావికాస్ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 100 మంది డ్రైవర్లు ఈ వైద్య పరీక్షల్లో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థులు




నిజామాబాద్ రూరల్: మార్చి, 5 (ప్రజాజ్యోతి) మహబూబాబాద్ పట్టణ క్రీడామైదానంలో ఈ నెల 7 నుంచి 9 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (అండర్--14) సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఎ. అజయ్, బి. వర్షిత్ ఎంపికయ్యారు. గత నెల తొర్లికొండలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. నిరంతర సాధనతో నైపుణ్యాలు మెరుగుపడతాయని, రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరచి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, లింగం, సాహెబ్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పాణాలు పోయాయి లక్షల నష్టపరిహారం చెల్లించారు

**అయినా వైద్యుల రూపంలో ఆసుపత్రి నడుపుతున్న నకిలీ వైద్యులు**

ప్రజా జ్యోతి బోధన్ ఆర్ సి

నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో వైద్యులమంటూ అన్ని చిక్సలు చేస్తామంటూ ఆసుపత్రిలోనే బెడ్డు సౌకర్యం ఇంజక్షన్ ఇవ్వడం గ్లూకోస్లీ ఇవ్వడం పలు చికిత్సలు చేయించడమే కాకుండా మెడికల్ కూడా ఇతరుల పేరుపై పెట్టుకుని నడిపించడం అద్దె రూపంలో సర్టిఫికెట్ తెచ్చి నడపడం హైడోస్ మందులు ఇవ్వడం మెడికల్ లో మందులు కూడా అధిక రేట్లకు విక్రయించడం ఒక పరిపాటి అయిపోయిందని విమర్శలు లేకపోలేదు. వైద్యం గురించి తెలిస్తే చాలు ఎవరైనా డాక్టర్ల దగ్గర కొన్ని సంవత్సరాలు లేక కొన్ని నెలలు పని చేస్తే చాలు క్లినిక్లు పెట్టుకుంటున్నారు వైద్యులమంటూ చలమనే అవుతున్నారు ఇష్టానుసారంగా వైద్యం పేరుతో దోచుకోవడమే కాకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శలు లేకపోలేదు. గతంలో జిల్లా వైద్య శాఖ అధికారినిగా ఉన్న మేడం చాలా స్టిక్గా డ్యూటీ చేశారు ఆమె చేయడం వల్ల చాలామంది గుండెల్లో గుణపం గుచ్చింది కానీ వారికి ఉన్న రాజకీయ అండదండలతో ఆమెపై వెయిట్ వేయడానికి కూడా వెనకంజ వేయలేదు అని విమర్శలు లేకపోలేదు. ఏది ఏమైనా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారికి ఒక ధడక్ చూపించిన జిల్లా వైద్యశాఖ అధికారి సేవలు అద్భుతం అని ప్రజలు కొనియాడారు, ప్రజల కోసం స్టిక్ గా ఆఫీసర్ గా పని చేసే వారికి వేటు తప్పదు రాజకీయ నాయకుల ప్రెషర్ తప్పదు అనే టాక్ కూడా వినిపిస్తుంది. ఇకపోతే మోసరా మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాల క్రితం చికిత్స ఇచ్చేటప్పుడు ప్రాణాలు పోయాయి ఆ ప్రాణం ఖరీదు లక్షల రూపాయలు నష్టపరియం చెల్లించిన వైనం జరిగింది అయినా క్లినిక్ అక్కడున్న కొంతమంది బడా బాబుల ప్రోత్సాహంతో నడుపుతూ ఇష్టానుసారంగా వైద్యం చేస్తూ అధికారిట్లకు మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మారుతున్నారని నిబంధన విరుద్ధంగా ఆసుపత్రి నడుపుతున్నారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. మోసరా మండలం గోవూరు గ్రామంలో కూడా వైద్యులు అన్ని చికిత్సలు చేస్తామంటూ నకిలీ వైద్యులు ప్రజల ప్రాణాలతో చలగాట్ల మాడుతున్నారని విమర్శలు లేకపోలేదు. రుద్రూరు మండల కేంద్రంలో సైతం పుట్టగొడుగుల నకిలీ వైద్యులు ప్రజలు ఫోన్ చేస్తే ఇంటికి వెళ్లి చికిత్సలు చేస్తున్నారు ప్రజలు వస్తే చికిత్సలు చేస్తున్నారు అంతేకాకుండా చికిత్సల పేరుతో సుమారు 1000 నుంచి 2000 రూపాయలు ఆపై వసూలు చేస్తూ ప్రజల జేబులను ఖాళీ చేస్తున్నారు అనే విమర్శలు లేకపోలేదు, అంతేకాకుండా ఫైల్స్ మండి బుడ్డి వంటి వాటికీ ఆపరేషన్ లేకుండా చికిత్సలు అంటూ ఇంటింటికి తిరిగి అధిక డబ్బులు వసూలు చేస్తూ నాటు వైద్యం తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఆస్పత్రిలోనే బెడ్ల సౌకర్యం గుల్కోస్లు ఇవ్వడం ఇంజక్షన్ ఇవ్వడం హైడోస్ మందులు ఇవ్వడం ఇలాంటివన్నీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం మారడమే కాకుండా అధిక డబ్బులు వసూలు చేయడమే కాకుండా రిఫర్ పేరుతో కూడా కమిషన్ భారీగానే నొక్కుతున్నారని విమర్శలు లేకపోలేదు, రుద్రూరు మండలంలోని ప్రతి గ్రామంలో అనగా సులమన్ ఫారం గ్రామం తో పాటు వివిధ గ్రామాల్లో కూడా పుట్టగొడుగుల ఆసుపత్రులు అంతేకాకుండా కొంతమంది వైద్యులు వెలిసి ప్రజలను ఫుల్లుగా దోచుకుంటున్నారని విమర్శలు లేకపోలేదు, ఇక వీటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడమే కాకుండా మామూలు తీసుకుంటూ అటువైపు కన్నెత్తి చూడకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటంలో ప్రత్యక్షంగా పరోక్షంగా కారకులు అవుతున్నారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నకిలీ వైద్యులు తమ వైద్యం జోరుగా అనగా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగడం కోసం రిపోర్టర్ల అవతారం ఎత్తడమే కాకుండా లీడర్ల అవతారం ఎత్తడమే కాకుండా ఏదో ఒక పార్టీకి తొత్తుగా ఉంటూ తమ నకిలీ వైద్యం భారీగానే వ్యాపారం నడిపించుకుంటున్న విమర్శలు లేకపోలేదు. ఏదో ఒక సంస్థ పేరుతో పైన ఇచ్చి రిపోర్టర్లు మంటూ ఒక చిన్న ఐడి కార్డు తీసుకుంటూ రిపోర్టులో ముసుగులో కూడా నకిలీ వైద్యం చేస్తూ ప్రజలను దోచుకోవడమే కాకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శలు లేకపోలేదు, ఇలాంటి దందాలతో పాటు దో నెంబర్ దందాలు చేయడంలో ఐడి కార్డులో ముసుగులో నకిలీ విలేకరులు పుట్టగొడుగుల నిలుస్తూ వారి యొక్క అక్రమ సంపాదన భారీగా చేసుకుంటున్నారని విమర్శలు లేకపోలేదు.

